# సూర్య
నేటి దినపత్రిక

## కర్నూలు | నంద్యాల

శుక్రవారం | 08 డిసెంబర్ 2023 | పేజీలు 8




## శ్రీశైలంలో భక్తుల రద్దీ



- చివరి వారానికి కార్తీక మాసోత్సవాలు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**
శ్రీశైల క్షేత్రంలో కార్తీక మాసోత్సవాలు చివరివారానికి చేరాయి. ఈనెల 12వ తేదీతో కార్తీకమాస పర్వదినాలు ముగియనున్నడంతో శ్రీశైలానికి భక్తుల రాక మరింత పెరుగుతోంది. ఈక్రమంలో గురువారం ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు పొరుగురాష్ట్రాల భక్తులు సైతం అధికంగా ఉండడంతో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయ దేవాలయాలు,క్షేత్ర మాడవీధులు భక్తులతో కళకళలాడాయి. ఆలయ పరిదిలోని ఉచిత,శీఘ్ర,అతిశీఘ్ర క్యూలైన్లలో దర్శనార్థమై భక్తులు బారులు తీరారు. భక్తులు ఉదయం పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తిక దీపాలు వదిలారు. గంగాధర మండపం వద్ద కార్తిక దీపారాధనలు చేశారు. సాయంత్రం ఆలయ ధ్వజస్తంభం వద్ద శాస్త్రోక్తంగా ఆకాశ దీపం కార్యక్రమాన్ని మిగతా 2లో



## రైతులకు అన్యాయం చేస్తే ఎలా..?

- రోడ్లలో భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి
- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- రూ.830 కోట్ల జెడ్పిఎం నిధులను సద్వినియోగం చేయండి
- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



మాట్లాడుతున్న ఎర్రబోతుల పాపిరెడ్డి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**
జాతీయ రహదారుల్లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి. లేదంటే రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. రైతులు తమతో తమ బాధలు చెప్పకుంటున్నారు. కనీసం మార్కెట్ విలువలో సగమైన ఇచ్చి న్యాయం చేయాలి. లేదా రైతులతో చర్చించి వారికి న్యాయమైన పరిహారం ఇచ్చేలా చూడాలి అని సంబంధిత అధికారులకు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సూచించారు. గురువారం జిల్లా పరిషత్ మినీ కాన్ఫరెన్స్ హాలులోజడ్పీ 1,2,3,4,6 మరియు 7వ స్థాయి సంఘాల సమావేశాలు జడ్పీ చైర్మన వై.పాపిరెడ్డి అధ్యక్షతన, 5వ సమావేశం పగిడ్యాల జడ్పిటిసి పి.దివ్య అధ్యక్షతన నిర్వహించారు. సమావేశాల్లో ఆయా శాఖల మిగతా 2లో

### శ్రీశైలం అడవి ప్రాంతంలో

## ప్రొటెక్షన్ వాచర్‌పై ఎలుగుబంటి దాడి

- నెక్కంటి జంగిల్ రైడ్ కౌంటర్లో విధులు నిర్వహించి ఇంటికి వెళ్తుండగా దాడి
- తీవ్రంగా గాయపడటంతో ఉన్నత వైద్యశాలకు రెఫర్ చేసిన డాక్టర్లు

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:**
శ్రీశైలం నుంచి ఇష్టకామేశ్వరి అమ్మ వారి ఆలయానికి వెళ్లే రహదారిలో అటవీశాఖ చెందిన ప్రొటెక్షన్ వాచర్ పై గురువారం సాయంత్రం ఓఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. శిఖరేశ్వరం వద్ద నెక్కంటి జంగిల్ రైడ్ కౌంటర్ వద్ద విధులు నిర్వహిస్తున్న చెవుల వెంకటేష్ విధులు ముగించుకొని సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇష్టకామేశ్వరి ఆలయ సమీపంలోని గిరిజన గూడెంలో ఉన్న తన ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఇష్టకామేశ్వరి ఆలయ ప్రవేశ గేటు దాటి మూడు కిలోమీటర్లు బైక్ పై వెళ్లేసరికి అకస్మాత్తుగా ఓ ఎలుగుబంటి అతన్నిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. వెంటనే అతను అప్రమత్తమై తీవ్ర గాయాలు అయ్యి రక్తస్రావం అవుతున్నప్పటికీ వెంటనే దాని భారీ నుండి తప్పించుకొని ఇష్టకామేశ్వరి ప్రవేశ గేటు వద్దకు వచ్చి మిగతా 2లో



ఎలుగుబంటి దాడిలో గాయపడిన ప్రొటెక్షన్ వాచర్ వెంకటేష్

### సర్కారు బడుల్లో

## స్మార్ట్ బోధన

- ఇంటి వద్దకే ఈ-పాఠాలు
- డిజిటల్ బోధన దిశగా ప్రభుత్వం అడుగులు
- విద్యారంగంలో సమూల మార్పులు
- ప్రతి తరగతి గదిలో వీడియో ఇమేజెస్‌తో డిజిటల్ బోధన
- జిల్లాలో మొదటి దశలో 564 పాఠశాలల్లో ప్రారంభం




ఈ బోధన చేస్తున్న పొలకల్లు ఎంపీపీ పాఠశాల

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
ఒకప్పుడు పలక, బలపం పట్టుకొని నేల మీద కూర్చొని చదువుకునే చదువుల నుంచి ట్యాబ్ సాంకేతిక పరిజ్ఞానం మిగతా 2లో


www.kimshospitals.com

KIMS HOSPITALS KURNOOL



అన్ని రకాల ఎమర్జెన్సీ మరియు సూపర్ స్పెషాలిటీ సేవలు ఒకేచోట

- ఎమర్జెన్సీ మెడిసిన్
- కార్డియాలజీ
- కార్డియోథొరాసిక్ సర్జరీ
- క్రిటికల్ కేర్
- డయాలసిస్
- జనరల్ మెడిసిన్
- ఒబెస్ట్రిక్స్ & గైనకాలజీ
- కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్
- మెడికల్ ఆంకాలజీ
- మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ
- న్యూరాలజీ
- న్యూరోసర్జరీ
- నెఫ్రాలజీ
- ఆర్థోపెడిక్స్
- నియోనటాలజీ
- పీడియాట్రిక్స్
- పీడియాట్రిక్ కార్డియాలజీ
- పల్మోనాలజీ
- యురాలజీ
- స్పైన్ సర్జరీ
- సర్జికల్ ఆంకాలజీ
- సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ
- ఎంఆర్ఐ
- సిటీ స్కాన్

200 BEDS | 50 DOCTORS

అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి:
08518 - 352 000 / 267 000

కిమ్స్ హాస్పిటల్ కర్నూలు ప్రైవేట్ లిమిటెడ్
59/213 - K-9, [illegible], కర్నూలు - 518 004, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

# సర్కారు బడుల్లో స్మార్ట్ బోధన

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా నల్లని బోర్డు మీద తెల్లని చాక్‌పీస్ అక్షరాలు లేకుండా ఇంటరాక్టివ్ ఫ్లాట్‌బోర్డు వద్ద పాఠాలను వింటూ అభ్యసించేస్థాయికి ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాయి. ఆధునిక బోధన విధానాలను అనుసరిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించిచే దిశగా ప్రతి తరగతి గదిలో డిజిటల్ విద్యాబోధనకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. విద్యార్థిఎక్కడి నుంచి అయినా పాఠాలు నేర్చుకునేలా డిజిటల్ క్లాసులను అందుబాటులోకి తీసుకవచ్చింది. పాఠాలు విద్యార్థికి మరింత చేరువగా, అర్థమయ్యేలా డిజిటల్ కంటెంట్‌లు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థులకు ట్యాబ్‌లను ఇవ్వడంతోపాటు వారికి బైజుస్ డిజిటల్ కంటెంట్‌ను ఉంచడం వల్ల ఎక్కడి నుంచైనా విద్యార్థులు ఆడియో, వీడియో గ్రాఫిక్ ఎలిమెంట్స్ ద్వారా పాఠాలను నేర్చుకునే అవకాశం కలుగుతుంది. కర్నూలు జిల్లాలో 2023-24 సంవత్సరానికి గాను మనబడి నాడు-నేడు కార్యక్రమం పూర్తయిన పాఠశాలల్లో మొదటి దశలో 564పాఠశాలల్లో 2032 ఇంట్రాక్టివ్ ఫ్లాట్‌ప్యానెల్ బోర్డు ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నారు.

**ఆల్ ఇన్ వన్ టెక్నాలజీ:** ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు, స్మార్ట్ టీవీలు కంప్యూటర్ కంటే వేగంగా పనిచేస్తాయి. క్లాసులో పాఠాలు చెప్పేందుకు బ్లాక్ బోర్డు, గ్రీన్‌బోర్డు అవసరం లేదు. డిజిటల్ స్క్రీన్ మీద అక్షరాలు రాస్తుంటే ఏ రంగులో కావాలంటే ఆ రంగులో అక్షరాలు వస్తుంటాయి. బోర్డు మీద చెప్పిన పాఠమంతా చెరిపేస్తే చెరిగిపోతుంది. అయితే డిజిటల్ బోధనలో సేవ్ చేస్తే స్లైడ్‌గా ఉండిపోవడమే కాకుండా రేపటి పాఠం చెప్పే ముందు మళ్లీ గుర్తు చేసుకునేందుకు ఈ స్లైడ్‌లను వాడుకోవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి పాఠాన్ని పీడీఎఫ్ రూపంలో స్క్రీన్ మీద చూపిస్తూ పిల్లలకు వివరించవచ్చు. పాఠాలు మరింత బాగా అర్థం చేసుకునేందుకు ఇంటర్నెట్‌లో అందమైన ఫోటోలు, గ్రాఫ్‌లు, వీడియోలను పిల్లలకు చూపిస్తూ పాఠ్యాంశాలను బోధించడం వల్ల పిల్లలు ఆసక్తిగా వింటారు.


డిజిటల్ స్క్రీన్ ద్వారా పాఠాలు బోధిస్తున్న దృశ్యం

**కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యత:** కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యతో భాగంగా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్, స్మార్ట్ బోర్డులు, ట్యాబ్స్ వంట బోధనోపకరణాలు ప్రదర్శిస్తూ విద్యార్థులు పాఠ్యాంశాలను సులువుగా అభ్యసించే కోసం ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో హైస్కూల్ విద్యార్థులకు అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి కాన్సెప్ట్‌లో బోధించడం వల్ల ప్రపంచ స్థాయిలో అవకాశాలపై అవగాహన కలుగుతుంది.

**నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర:** జిల్లాలో నేడు-నేడు రెండవ దశ పూర్తయిన పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ఫారం ద్వారా స్మార్ట్‌టీవీలతోపాటు ఆండ్రాయిడ్ బాక్స్ నుంచి 3వతరగతి నుంచి 10వతరగతి వరకు అన్ని సబ్జెక్టులు పూర్తి కంటెంట్ లోడ్ చేసి ఇవ్వడం ద్వారా అత్యున్నతమైన నాణ్యమైన విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పాఠశాలల్లో జియో సిమ్‌తో కూడిన ఇంటర్నెట్ పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరానికిగాను మనబడి నాడు-నేడు కార్యక్రమం పూర్తయిన పాఠశాలల్లో మొదటి దశలో 563పాఠశాలల్లో 2032ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డు ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నారు.

**ఎంతో ఉపయోగకరంగా ఉంది:**
**ఆర్.ఆఫ్సన, 9వతరగతి, గోనెగండ్ల కర్నూలు జిల్లా :**



ఇంటరాక్టివ్ ఫ్లాట్ ఫ్యానెల్, స్మార్ట్ టీవీల కంటెంట్ ద్వారా పాఠాలు బాగా అర్థం చేసుకొని పరీక్షలు బాగా రాస్తున్నాం. విజువల్ ద్వారా చూసి నేర్చుకోవడం వల్ల పాఠాలు మాకు బాగా గుర్తుంటాయి. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ గణితం, సైన్స్ సబ్జెక్టులకు బాగా ఉపయోగకరంగా ఉంది.

**డిజిటల్ బోధనతో బాగా చదువుతున్నాం:**
**చరణ్, 7వతరగతి, పెద్దమర్రివీడు, గోనెగండ్ల మండలి, కర్నూలు జిల్లా :**



మా పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంవాలను ఆడియో, విజువల్ ద్వారా చూస్తూ వినడం వల్ల మాకు చదువుపై ఆసక్తి పెరగడమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంపై కూడా బాగా అవగాహన కలుగుతుది. ఫిజికల్‌గా చూడలేనటువంటి దృశ్యాలను చూపి పాఠ్యాంశాలను బోధిస్తుండటం చాలా సంతోషం.

**చాలా సంతోషంగా ఉంది:**
**అరవింద్, 9వతరగతి, కోడుమూరు, కర్నూలు జిల్లా :**



డిజిటల్ ద్వారా బోధన చేయడం చాలా సంతోషంగా ఉంది. దీని వల్ల పాఠ్యాంశాలను త్వరగా అర్థం చేసుకొని బాగా గుర్తుంచుకుంటున్నాం. దీని వల్ల ప్రపంచీకరణ పోటీ తగ్గట్లు తయారవుతామని నమ్మకం మాకు కలిగింది.



# శ్రీశైలంలో భక్తుల రద్దీ

(మొదటిపేజీ తరువాయి)





నిర్వహించారు.

**దత్తాత్రేయ స్వామికి విశేష పూజలు**

లోక కల్యాణం కోసం శ్రీశైల దేవ స్థానం గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగ ణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది,అర్చనలు చేసి, ప్రసాదవితరణ గావించారు.

**ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

కార్తీక మాసోత్సవాల సందర్భంగా పలు ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తుంది.శ్రీశైలదేవస్థానం,జాతీయ సాంస్కృతిక,పరిశోధన శిక్షణ కేంద్రం దక్షిణప్రాంతీయ కేంద్రం, బెంగళూరు వారి సంయుక్త నిర్వహణలో గురువారం డా.పి.ఝాన్సీరామ్, లహరి శ్రీనృత్యనికేతన్ కూచిపూడి డాన్స్ అకాడమీ, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. శ్రీనిధి, పునీత, డా.ఎం.మనస్విత, బి. కుందన, ఎస్.సాయి, వెంకట, ఈశ్వర, హరిప్రియ తదితరులు నృత్య ప్రదర్శన చేశారు.

## శ్రీశైలం అడవి ప్రాంతంలో ప్రొటెక్షన్ వాచర్‌పై
# ఎలుగుబంటి దాడి

(మొదటిపేజీ తరువాయి)

ఫోను ద్వారా సమాచారాన్ని తన స్నేహితుడికి చేరవేశాడు. వెంటనే వారు తీవ్రంగా గాయపడిన వెంకటేష్ ని శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్లు చికిత్సలు నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అతన్ని గుంటూరు వైద్యశాలకు రెఫర్ చేశారు.కాగా ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడిన ప్రొటెక్షన్ వాచ ర్ కు ప్రభుత్వం తరుపున పూర్తిస్థాయిలో వైద్య సదుపాయాలు అందించాలని బిజెపి మండల ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట మల్లికార్జునరావు డిమాండ్ చేశారు.

# సమాజ సేవలో రత్నకుమారి సేవలు ప్రశంసనీయం

## - స్పెషల్ డీఎస్పీ మహబూబ్‌బాష

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమాజ సేవలో రాజ్‌కుమార్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రత్నకుమారి సేవలు ప్రశంసనీయమని డీఎస్పీ మహబూబ్‌బాష అన్నారు. గురువారం కర్నూలు నగరంలోని రైల్వేస్టేషన్ ఆవరణలో రాజ్‌కుమార్ ఫౌండేషన్ ద్వారా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఉచితంగా చీరలుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌బాష మాట్లాడుతూ అనాథలైన మహిళలకు చీరలు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రత్నకుమారి, ప్రభుత్వ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ నాగస్వామినాయక్, లెక్చరర్ సోమేష్, అభయ హాస్పిటల్ మేనేజర్ శ్యామ్, సింగిర్ రాణి పాల్గొన్నారు.


చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# రైతులకు అన్యాయం చేస్తే ఎలా..?





(మొదటిపేజీ తరువాయి)

అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ జెజెఎం నిధులు ఉన్నా ఎందుకు టెండర్లు పిలవడం లేదని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ప్రశ్నించారు. ఈఈ మీద ఎస్ఈ, ఎస్ఈ మీద ఇఇ చెప్పడం సరికాదని సూచించారు. గడివేముల మండలం ఒండుట్లలో ప్రభుత్వ నిర్మించిన గృహాలకు ఇంత వరకు ఎందుకు కరెంటు సరఫరా చేయడం లేదన్నారు. కేతవరంలో కరెంటు పోల్స్ హైటు తక్కువగా ఉన్నాయని, కొన్నిపోల్స్ దెబ్బతిన్నాయని అధికారుల దృష్టికి తెచ్చారు. కర్నూలు- నందికొట్కూరు రోడ్డు ఇంకెన్నాళ్లకు పూర్తవుతుందని ప్రశ్నించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కింది ఎన్ని చెరువులు నింపారని,శ్రీశైలంలో నీరు ఇప్పటికే తగ్గుముఖం పట్టిందన్నారు. ఆయకట్టు రైతులకు నీటి విడుదలపై సమాచారం ఇచ్చి సద్వినియోగం చేయాలని సూచించారు. అనంతరం జడ్పి చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ వర్షాభావం వల్ల ఈ సంత్సరం నీటి కొరత ఉందని, వరదలు చాలా తక్కువన్నారు. ముఖ్యమంత్రి చెప్పినట్లు ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి రైతులకు సాగు, ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మన జిల్లా కు జెజెఎం కింద కేటాయించిన రూ.830 కోట్లను అధికారులు టెండర్లు పిలిచి తాగునీటి సమస్య రాకుండా చూడాలని సూచించారు. అధికారులు ఖచ్చితంగా ఈ నిధులను సద్వినియోగం చేయాలని చెప్పారు. విద్యా శాఖకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని, అవి పేద విద్యార్థులకు ఉపయోగ పడలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పిచికారి మందులపై అవగాహన కల్పించాలని, లేదంటే ఎక్కువ మోతాదులు వాడి నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.

- గడివేముల జడ్పిటిసి మాట్లాడుతూ గతంలో చేసిన పనులకు బిల్లులు మంజూరు కాలేదని, ఇక కొత్త పనులు ఎలా చేయాలని ప్రశ్నించారు. ఇక కొత్తవి చేస్తే తమ ఆస్తులను అమ్ముకునే పరిస్థితి ఉందన్నారు.

- ఓర్వకల్లు జడ్పిటిసి మాట్లాడుతూ గతంలో అడిగిన వాటికి ఈ సమావేశంలో అయినా సమాధానం ఉందా అన్నారు. సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందన్నారు.

- జూపాడుబంగ్లా మండలంలో జగన్న కాలనీల్లో తాగునీరు, సౌకర్యాలు లేవన్నారు. దీంతో లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందకు ముందుకు రావడం లేదన్నారు. దీంతో అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలని జడ్పి చైర్మన్ సూచించారు.

ఈ సమావేశంలో జడ్పి సిఈఓ జి.నాసరరెడ్డి, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# 15 నుంచి ఆడుదాం ఆంధ్రా కీడలు ప్రారంభం: ఎంపీడీవో

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణస్థాయి నుంచి క్రీడాకారుల నైపుణ్యతను గుర్తించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి డిసెంబర్ 15వతేదీ నుంచి సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలను వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు విజయవంతం చేయాలని ఎంపీడీవో సావిత్రి తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో క్రీడలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సావిత్రి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను సచివాలయ ఉద్యోగులు నమోదు చేయాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు స్థానిక సచివాలయ ఉద్యోగులతో కలిసి క్రీడలకు అవసరమైన మైదానాలను గుర్తించాలన్నారు. ఈ క్రీడల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సావిత్రి

నైపుణ్యాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ తిరుపాల్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు గోపాల్, కార్తీక్, రంగనాథ్, శివ, అంకాలప్ప, రామక్రిష్ణ, రామాంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాండు, చందు, నాయక్, జయలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రజల వద్దకు వైఎస్ఆర్ వైద్య సేవలు : ఎంపీపీ



**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** ప్రజల వద్దకు వైద్య సేవలు అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మెన్ సి హెచ్ చలం రెడ్డి,మద్దిలేటి స్వామి ఆలయ చైర్మెన్ బి.సీత రామచంద్రుడు అన్నారు.గురువారం మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో వైద్య సేవలు, అందచేస్తున్నామని కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ రుద్రావరం నారాయణ, గుని నాగరాజు, మురళి కృష్ణ, మండల కన్వీనర్ తిరుమలేశ్వర్ రెడ్డి, గోరుమనుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, అంబాపురం ఎంపిటిసి రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి వెంకటేశ్వర్లు, డాక్టర్లు భార్గవి, డాక్టర్ అబ్దుల్ అలీమ్, సి.హెచ్ ఓ మేఘన, ఎంపీ హెచ్ ఈ ఓ అబ్దుల్ గఫార్ , రాజ్యలక్ష్మి, మహేశ్వరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హత్యాయత్నం సెక్షన్లు నమోదు చేయాలి

– పీటీ సాయిప్రదీప్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దళిత యువతి మేఘనపై హత్యాయత్నం చేసిన హరిక్రిష్ణ, అతని తల్లిదండ్రులపై హత్యాయత్నం సెక్షన్లు నమోదు చేయాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ సభ్యులు పీటీ.సాయిప్రదీప్ కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని డీఆర్‌వో మధుసూధన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మేఘనను పరామర్శించారు. అక్కడున్న డాక్టర్లను ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. ప్రభుత్వం తరపున బాధితురాలని వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సభ్యులు రాజశేఖర్ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# శ్రీశైలం ప్రాజెక్టు లాడ్జిలో వ్యక్తి మృతి

**శ్రీశైలం, మేజర్‌న్యూస్ :** శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలోని ఓ లార్జ్ లో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా పొద్దుటూరు చెందిన రాజశేఖర్ రావు(43) బుధవారం రాత్రి సుండిపెంటలోని హెరిటల్ గ్రీన్ ల్యాండ్ లాడ్జి లోని 105 నెంబర్ గదిలో మృతిచెందాడని ఈ సంఘటన గురువారం తెలిసిందన్నారు.స్థానిక హెరిటల్ గ్రీన్ ల్యాండ్ లాడ్జిలో 105 రూమ్ నెంబర్ లో దిగిన వ్యక్తి రాజశేఖర్ రావు మృతిచెంది ఉండటాన్ని గుర్తించిన లాడ్జీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.సంఘటనా స్థలానికి చేరుకున్న టూ టౌన్ ఎస్ఐ గంగయ్య యాదవ్,గ్రామ సచివాలయం వీఆర్వో రంగసాయి, ఏఎస్ఐ రాములు నాయక్,హెడ్ కానిస్టేబుల్ బలరాం,పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు.మృతుడు మద్యం మత్తులో ఉన్నాడని అనుమానిస్తున్న పోలీసులు అతని జేబులో ఉన్న నోట్ బుక్ ద్వారా స్వస్థలం కడప జిల్లా పొద్దుటూరు అని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు చరవాణి ద్వారా సమాచారం ఇచ్చారు.అయితే ఎటువంటి ఐడి ఆధార్ ప్రూఫులు లేకుండా మృతుడు రాజశేఖర్ రావుకు లాడ్జిలో గది అద్దెకివ్వడం గమనార్హం.

### గాలి మరల సెక్యూరిటీపై

# గుర్తు తెలియని వ్యక్తులు దాడి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన మేకల రాజేష్ పై ఆలూరు కు చెందిన గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి.వివరాల్లోకి వెలితే ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన మేకల డ్రైవర్ వెంకటేష్ కుమారుడు రాజేష్ గాలి మరల కంపెనీలో సెక్యూరిటీ సూపర్ వైజర్ గా పనిచేస్తున్నారు.అయితే సూపర్ వైజర్ విషయమై ఇరు వర్గాల మధ్య ఘర్షణ కాగా ఆలూరు కు చెందిన వ్యక్తులు దాడి చేయడంతో తలపై తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్నేహితులు భాదితుడిని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆస్పత్రిలకు తరలించారు. ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.

# తెలుగు జాతికి చేసిన మేలును ప్రజలెన్నటికీ మరువరు

**బండి ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవానికి కారణమైన పార్టీని ప్రజలు మరువకుండా తెలుగుజాతి గౌరవాన్ని నిలబెట్టుకునే రితిలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఓటు అనే వజ్రాయుధం ద్వారా కాంగ్రెస్ పార్టీకి ఓట్లువేసి అధికారంలోకి తేవడం సంతోషించదగ్గ విషయమని బండి ఆత్మకూరు మండలం పెద్ద



మాట్లాడుతున్న సంబరాజు విష్ణుశర్మ

దేవలాపురం గ్రామానికి చెందిన సంబరాజు విష్ణుశర్మ తెలిపారు. తెలుగుజాతి గౌరవాన్ని కాపాడుకున్న తెలంగాణ ప్రజలని ఆయన కొనియాడారు. తెలుగు ప్రజలందరు ధర్మం కోసం నిరంతరం శ్రమిస్తుంటారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి సారథ్యం వహించి రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆయన హార్ధిక శుభాకాంక్షలు తెలియజేశారు.



# మట్కా బీటర్ అరెస్టు, రిమాండ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలోని కొత్తబస్టాండు వెనుక మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారంతో 4వపట్టణ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మట్కా నిర్వహిస్తున్న బోయ మధును అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే... కొత్తబస్టాండు సమీపంలో మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారం రావడంతో 4వ పట్టణ సీఐ శంకరయ్య తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కల్లూరుకు చెందిన మురళీధర్‌గౌడ్, బోయ మధులు మట్కా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అయితే మురళీధర్‌గౌడ్ పరారు కాగా బోయ మధు పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి రూ.10వేల నగదు, మట్కాచీటీలు, 25తెలంగాణ మద్యం బాటిళ్లు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

# రూ.10లక్షలు విలువ చేసే మద్యం ధ్వంసం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** కర్నూలు, కోడుమూరు సెబ్‌స్టేషన్లలో పట్టుబడిన రూ.10లక్షలు విలువ చేసే మద్యంను ధ్వంసం చేసినట్లు సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్‌పటేల్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గత కొన్నిరోజులుగా పట్టుబడిన మద్యం, నాటుసారా ప్యాకెట్లను పంచలింగాల వద్ద ఉన్న రైల్వే బ్రిడ్జి దగ్గర రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రోడ్డుపై గురువారం బుల్డోజర్‌తో ధ్వంసం చేశామన్నారు. 2,303లీటర్ల మద్యం, 2,282లీటర్ల నాటుసారా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ సీఐలు సత్యనారాయణ, రాజశేఖర్‌గౌడ్, కోడుమూరు సీఐ శ్యామ్‌ప్రసాద్, సెబ్ ఎస్ఐలు స్వామినాథన్, ప్రసాద్‌రావు, అన్వేష్ పాల్గొన్నారు.



మద్యంను ధ్వంసం చేస్తున్న దృశ్యం

# నల్లమల ఘాట్‌లో లారీ బోల్తా ... క్లీనర్ మృతి



గిద్దలూరు రహదారిలో లారీ బోల్తాపడిన దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది మండల పరిధిలోని నంద్యాల–గిద్దలూరు రహదారిలో నల్లమల అడవిలోని దొరబావి వంతెన వద్ద లారీ బోల్తాపడిన సంఘటనలో క్లీనర్ సుబ్రమణ్యం అక్కడికక్కడే మృతి చెందినట్లు మహానంది ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు గిద్దలూరు వైపు నుండి నంద్యాలకు ఇనుము లోడ్‌తో వస్తున్న లారీ ప్రమాదవశాత్తు దొరబావి వంతెన పరిధిలోని చింతమాను మలుపు వద్ద బోల్తా పడిందన్నారు. డ్రైవర్ ఖాజా హుసేన్‌కు తీవ్ర గాయాలు కాగా క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భూ యాజమాన్య చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం వెంటనే భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగభూషణంనాయుడు డిమాండ్ చేశారు. గురువారం న్యాయవాదులు భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా కోర్టు నుంచి కొత్తబస్టాండు మీదుగా బళ్లారి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ నిరసన చేపట్టారు. ఈ చట్టం వల్ల చిన్న, సన్నకారు రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చక్రపాణి, న్యాయవాదులు ఓంకార్, రవిగువేరా, గోరంట్ల నాయుడు, తిరుపతయ్య, మోహన్‌రెడ్డి, రామాంజి, జావేద్, జాస్మిన్, ఆంజనేయులు, విష్ణు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

# ఉయ్యాలవాడలో వైఏపీనీడ్స్ జగన్



ప్రజలతో మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ మండల అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లోటరీబాష హాజరయ్యారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ వైఎస్ జగన్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శకుంతలమ్మ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య



# మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి..ఎమ్మెల్యే గంగుల నాని



అభివృద్ధి సలహాసంగా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అల్లగడ్డ, మేజర్ న్యూస్ :** అల్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజురోజుకు వైద్య సేవలను పెంచుకుంటూ ప్రతి ఒక్కరికి మంచి వైద్యం అందించేందుకు కృషి చేస్తున్నామని శాసన సభ్యులు గంగుల నాని అన్నారు. గురువారం అల్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో అల్లగడ్డ అభివృద్ధి సలహా సంఘం సమావేశం నిర్వహించారు.ఈసమావేశానికిఅభివృద్ధి సలహా సంఘం చైర్మన్ అయిన ఎమ్మెల్యే గంగుల నాని పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత మాట్లాడుతూ ఆసుపత్రిలో జరుగుతున్న వైద్య సేవలు వైద్యానికి సంబంధించిన మౌలిక సదుపాయాలను ఆమె వివరించారు. గత సంవత్సరం 2.25 లక్షలు ప్రస్తుత సంవత్సరానికి 5 లక్షల నిధులు అంత కలిపి 7.25 లక్షల నిధులు నిలువ ఉందన్నారు. ఈ నిధులతో ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయవలసిన వాటికి ప్రపోజల్స్ పంపించామన్నారు. డోనర్స్ ద్వారా వచ్చిన నిధులతో పాటు ఎమ్మెల్యే గంగుల నాని సహాయ సహకారాలతో హాస్పిటల్ లో మంచి వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. కంప్యూటర్లు తదితర సామాగ్రిని కొనుగోలు చేస్తున్నామన్నారు. ఆసుపత్రిలో ఒక అనస్థీషియా, పీడియాట్రిక్, గైనిక్ డాక్టర్ అవసరం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే గంగుల నాని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారందరికీ మంచి వైద్యం అందించాలనే మా దృక్పథం అన్నారు. 20 లక్షల ఎంపీ నిధులతో కాంపౌండ్‌వాల్,అంతర్గత రహదారులు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అన్ని రకాల వ్యాధులను గుర్తించి ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులు కూడా అందించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వ ఆసుపత్రిలో గుండె నొప్పి వచ్చినప్పుడు అత్యవసర చికిత్సగా 40 వేల విలువ చేసే ఇంజక్షన్ మన ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందన్నారు. నాలుగు రోజుల క్రితం ఒక రోగికి గుండెపోటు రావడంతో అల్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగిందని వెంటనే ఆయనకు ఇంజక్షన్ వేయడం ద్వారా ప్రమాదం నుండి కాపాడడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో అల్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్లు సిబ్బందితో కలిసి ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సభ్యులు దామోదర్ రెడ్డి, నాగేశ్వరమ్మ, తదితరులు రాష్ట్ర ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, మున్సిపల్ ఏఈ సురేంద్ర, సీనియర్ డాక్టర్ తిరుపాల్, మున్సిపల్ వైసీపీ ఇంచార్జ్ కూలూరు నరసింహారెడ్డి, వైసిపి నాయకులు సింగం వెంకటేశ్వర రెడ్డి, గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెడుతున్న వైసీపీ ప్రభుత్వం – మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**వైకాపా ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనర్ధాన్ రెడ్డి అన్నారు. బాబు షూరిటీ– భవిష్యత్తు గ్యారంటీ ప్రజా వేదిక కార్యక్రమంలో గురువారం నాడు బనగానపల్లె మండల పరిధిలోని జోలాపురం గ్రామానికి ఆయన హాజరయ్యారు. ఆయన గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా అతివృష్టి, అనావృష్టి చేత అన్నదాతలు కష్టాల్లో మునిగి తేలుతున్నారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బంది పడుతుంటే అసమర్థ ప్రభుత్వం సైకో ఆనందం పొందుతుందని ఆయన విమర్శించారు. నాలుగున్నరేళ్లుగా రైతు నష్టపోతూనే ఉన్నాడని ఈ స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. ప్రతి మూడు నెలలకు ఆరు నెలలకు కొత్తకొత్త నిబంధనలు తీసుకురావడం సంక్షేమ పథకాలను ప్రజలకు దూరం చేయడం పరిపాటిగా మారిందన్నారు. రాష్ట్రంలో అటు అభివృద్ధి లేక ఇటు సంక్షేమం లేక రాష్ట్రాన్ని వెనక్కినెట్టిన పాపం జగన్‌దే అని ఆరోపించారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్నదాత పథకం ద్వార రాష్ట్రంలో ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం యువగళం పథకం ద్వార 20లక్షల నిరుద్యోగులకు ఉపాధి మరియు ప్రతి నిరుద్యోగికి యువగళం నిధి కింద నెలకు 3వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే జోలాపురం గ్రామానికి గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతపాడు గ్రామ సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, టీడీపీ నాయకులు, తిరుమలయ్య,గంధం హుసేని, మీరాపురం భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ఆదిపరాశక్తి మారెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**అవుకుమేజర్,న్యూస్ః** అవుకు మండలంలోని పిక్కిళ్లపల్లె తాండ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆదిపరాశక్తి మారెమ్మ తల్లి, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్‌గార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా వైకాపా సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాష్ రెడ్డి, నంద్యాల జిల్లా వైకాపా ముఖ్య నాయకులు శ్రీ చల్లా విఘ్నేశ్వర రెడ్డి ఆలయ పూజారులు భాజా భజంత్రీల మధ్య పూర్ణకుంభంతో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మారెమ్మ తల్లి మరియు సేవాల్ గార్ల ఆశిస్సులు పొందారు.



విగ్రహ ప్రతిష్టకు హాజరైన చల్లా విఘ్నేశ్వర రెడ్డి, చల్లా సూర్యప్రకాష్ రెడ్డి

# ప్రతి రూపాయి కేంద్రానిదే – బిజెపి రాష్ట్ర అన్యబాష కన్వీనర్

**ఆదోని, మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి వచ్చే ప్రతి రూపాయి కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలో ఉన్న కేంద్ర ప్రభుత్వానిదేనని బిజెపి రాష్ట్ర అన్యబాష కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టారమేష్, ఆదోని బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ నాగరాజు గౌడ్‌లు పేర్కొన్నారు. గురువారం 3వ రోజు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగే వికాసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమం మండల పరిధిలోని దిబ్బనకల్లు, సలకలకొండ గ్రామాల సర్పంచులు లక్ష్మన్న, భాగ్యమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు అందరూ కూడ ఆయా గ్రామాలకు నేరు ప్రభుత్వం వచ్చే పథకాల గురించి ప్రజలకు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ 9ఏళ్ల పాలనలో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకే కృషి చేశారన్నారు. గ్రామ కంఠంలో నివసిస్తున్న వారికి ఇంటి యజమాన్య హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి పట్టాను స్థానిక అధికారులతో ఇప్పిస్తుందన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ప్రతి గ్రామంలో మహిళల ఆత్మ గౌరవం పెంపొందించడం కొరకు బహిర్భూమికి బయట వెళ్లకుండా ఇంట్లోనే మరుగుదొడ్లను నిర్మించుకోవడానికి రూ. 12వేల ఆర్థిక సహాయం చేశారన్నారు. అనంతరం దిబ్బనకల్లు గ్రామంలో 400లు, సలకల కొండలో 160 మరుగుదొడ్లను కేంద్రప్రభుత్వం నేరుగా నిర్మించారన్నారు. ఉజ్వల పథకం ప్రతి ఇంటికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మణికంఠ, బిజెవైఎం అధ్యక్షులు శ్రీకాంత్, ఏఓ శేఖర్, ఈఓఆర్‌డి నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఈనెల 9 వ తేదీ నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన హనీఫ్ నగర్‌లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు వివిధ వయసు కేటగిరీలలో నిర్వహిస్తున్నట్లు నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్‌రవికృష్ణ,ప్రధానకార్యదర్శి జి.రామసుబ్బారెడ్డి. టోర్నమెంట్ డైరెక్టర్ రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్. సుబ్బయ్య తెలిపారు.ఈ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను విజయవాడ, తిరుపతి లలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా జట్లు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9010451585 సంప్రదించాలన్నారు.

# పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించిన పత్తికొండ ఆర్డీఓ

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పోలింగ్ స్టేషన్‌లను పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతి పోలింగ్ బూతులలో నీటి వసతి విద్యుత్ సౌకర్యం ,టాయిలెట్లు మరియు ఓటరు జాబితాను పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు.లక్కసాగరం, పందిర్లపల్లె ,తెగదొడ్డి, లాల్‌మాన్‌పల్లె,ఇంకా పలు పోలింగ్ బూతులను ఆమె సందర్శించారు. ఆర్డీఓ వెంట తహశీల్దార్ రాజేశ్వరీ,విఆర్ఓ గిడ్డయ్య, ఇంకా పలువురు అధికారులు పాల్గొన్నారు.





# పిల్లలను బడికి పంపించాలి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని కృష్ణరావుపేట లింగాల గ్రామాలలో జి ఈ ఆర్ సర్వేలో బడికి వెళ్ళని విద్యార్థులను సర్వే ద్వారా గుర్తుపట్టి వాళ్ళను తిరిగి బడికి చర్చేందుకు ఏపిఎం అనురాధ ప్రత్యేక అధికారులు ఎంఈఓ వాలంటరీలో పాఠశాల హెచ్‌ఎంలు కలిసి మండలంలో బడికి వెళ్ళని ముగ్గురిని బడిలో చేర్చినట్లు అధికారులు తెలిపారు. పిల్లలు బడికి వెళ్లాలని ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవీంద్ర తెలుగు సీసీలు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కన్స్యూమర్ కోర్టును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

**సీనియర్ సివిల్ జడ్జి తంగమణి**

**డోన్, మేజర్‌న్యూస్ః** వినియోగదారులు ఏదైన వస్తును కొన్నప్పుడు ఆ వస్తువుపై నష్టం వాటిల్లితే, న్యాయం కోసం కన్స్యూమర్ కోర్టును సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి తంగమణి అన్నారు.జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ.నాగరాజు ఆధ్వర్యంలో వినియోగదారులను చైతన్యపరిచే కరపత్రాలను జడ్జి తంగమణి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కానాల మహేష్, ప్రముఖ న్యాయవాది డాక్టర్ గార్లపాట మద్దిలేటిస్వామి, కోర్టు సిబ్బంది సరిత, మాధవి, పోలీసు హోమ్‌గార్డు సంజీవుడు, రక్షణ సంఘం సభ్యులు బి.ధనుంజయగైడ్, మల్లికార్జునస్వామి, దూదేకుల మస్తానయ్యలు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న జడ్జి , రక్షణ సంఘం సభ్యులు

# పేదవారికి సంక్షేమ పథకాలను అందించడంలో వైసీపీ విఫలం

**– టీడీపీ మాజీ ఇంఛార్జీ కృష్ణమ్మ**

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలను అందించడంలో జగన్ ప్రభుత్వం విఫలం చెందిందని టీడీపీ మాజీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. గురువారం ఆదోని పట్టణంలోని బండిమెట్టలో బాబు షూరిటీ కార్యక్రమంలోభాగంగా, ఆమె మాట్లాడుతూ, ప్రజల వద్దకు వెళ్ళి టీడీపీ సూపర్ సిక్స్ మెనూఫెస్టోను ప్రజలకు వివరించారు. 2024లో టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు అనేక విధాలుగా మంచి జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు సంవత్సరానికి రూ. 15వేలు, ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు, మాజీ ఎంపిపి మురళీ, సాధిక్ వలి, ఇందిరా నగర్ వీరేష్, రాఘవరెడ్డి, పెద్దతుంబళం శీను, నరసప్ప, బాబు రావు, లక్ష్మీకాంత్‌రెడ్డి, చిరంజీవి, సురేష్, భరత్ కుమార్, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు పథకాలను వివరిస్తున్న కృష్ణమ్మ

# కంబాలపాడులో సి.ఐ పర్యటన



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** క్రిష్ణగిరి మండలం పనిధిలోని కంబాలపాడు ,మజారా గ్రామాలైన పెనుమాడ,బాపనదొడ్డి, గుడెంపాడు గ్రామాలలో వెల్దుర్తి సి.ఐ సురేష్‌కుమార్‌రెడ్డి ,క్రిష్ణగిరి ఎస్సై సురేష్‌లు పర్యటించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ,సైబర్ నేరాలు,బాల్య వివాహాలు ,ఆన్‌లైన్ మోసాలు రోడ్డు ప్రమాదాలు లోక్ అదాలత్ కేసుల రాజీ గురించి ప్రజలకు వివరించారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా ఆయా గ్రామాలలోని పోలింగ్ బూతులను వారు సందర్శించారు.

# జగనన్న పాలనతోనే ప్రజలకు సమన్యాయం



వైయస్ఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించిన గ్రామ వైకాపా నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జగనన్న పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని, ఇలాంటి పాలన ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రితో సాధ్యంకాలేదని పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆదేశాలనుసారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే సిఎం ఎందుకు కావాలి, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిబిటి నాన్ డిబిటి సంక్షేమ బోర్డును గ్రామ వైకాపా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి మాటాడుతూ జగనన్న అమలు చేసిన ప్రతి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేలా ప్రతి కార్యకర్త, నాయకుడి ఇంటిపై వైయస్ఆర్ పార్టీ జెండాలు ఎగురవేయాలని ఆయన సూచించారు. రాబోయే 2024 ఎన్నికలలో మరోసారి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా, పత్తికొండ నియోజకవర్గాన్ని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కంగాటి శ్రీదేవమ్మను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో వైయస్ఆర్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంఈఓ-2 రమేష్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ఎంఆర్‌సిలో గురువారం మండలంలోని 8 మంది విద్యార్థులకు ఎంఈఓ-2 రమేష్ చేతుల మీదుగా రూ.1,20,000లు విలువ గల ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న భవిత కేంద్రంలో ముగ్గురు, రామళ్ళకోట, వెల్దుర్తి హరిజనవాడ మెయిన్ స్కూల్, వెల్దుర్తి బాలుర హైస్కూల్‌లో ఒక్కొక్కరు విద్యార్థులకు, పుల్లగుమ్మి హైస్కూల్‌లో ఇద్దరు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సదరన్ క్యాంప్ ద్వారా సర్టిఫికేట్ పొందిన వినికిడి, దృష్టిలోపం, విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు అరుణ, స్వపూపారాణి, బాలుర హైస్కూల్ ఐఈడిఎస్ఎస్ ఉపాధ్యాయుడు నరసింహులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మగ్గం వర్క్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్న సంగతి అందరికీ విదితమే ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం సెప్టెంబరు 1వ తేదీన మగ్గం వర్క్‌పై శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు కల్వటాల, కొలిమిగుండ్ల, ఇటిక్యాల, కనకాద్రిపల్లె, పెట్నికోట, నాయునిపల్లి గ్రామాల నుండి 45మంది మహిళలు హాజరయ్యారు. లావణ్య మహిళా మండలి బనగానపల్లె వారు నియమించిన టీచర్స్ వీరికి 3నెలలపాటు మగ్గం వర్క్‌పై శిక్షణ ఇచ్చారు. ఆ తరువాత వీరికి ఎగ్జామ్స్ నిర్వహించి ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ శ్రీ రెడ్డి నాగరాజు సర్టిఫికెట్స్ , అడ్మిన్ హెడ్ రామరాజు, జనరల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్లు అందజేస్తున్న దృశ్యం

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫోటో ఎగ్జిబిషన్

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను వివిధ రకాల మొక్కలు, పువ్వులపై ఎగ్జిబిషన్ నిర్వహించారు. వృక్షశాస్త్రం విభాగం అధ్యాపకురాలు వసుంధరమ్మ ఆధ్వర్యంలో ఈ ఎగ్జిబిషన్‌ను కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ బాబునాథ్, ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ డాక్టర్ బడే సాహేబ్ ప్రారంభించారు. వృక్షశాస్త్రం విద్యార్థులు సొంతంగా తయారు చేసిన మొక్కలు, పువ్వులు చిత్రప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు ఆకులు, పువ్వులు విశిష్టతపై క్షుణ్ణంగా వివరించడం జరిగింది. వృక్షశాస్త్ర అధ్యపకురాలు వసుంధరమ్మ మాట్లాడుతూ పువ్వులు జీవనశైలికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మందారం పువ్వులు రక్తపోటు తగ్గించడంలో సహాయపడే టీకాల్లో వీటిని ఉపయోగిస్తారని తెలిపారు. అలాగే వివిధ రకాల పువ్వులు ఆయుర్వేద ఔషధాల్లో ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సూర్యనారాయణ రెడ్డి, రామకృష్ణ, కౌసల్య, ఉమామహేశ్వర రెడ్డి, నాగరాజు, రవికుమార్, రామన్న, వహిద, సయ్యద్, హఫీజ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



ఫోటో ఎగ్జిబిషన్ దృశ్యం

# అంగన్‌వాడీలు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలి



మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**అవుకుమేజర్,న్యూస్:** మండలంలోని అంగన్‌వాడి కేంద్రాల పనితీరు పట్ల పలు విమర్శలు ఉన్నాయని సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేసి వాటి పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని అవుకు మండల అద్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన అద్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వర్షపాతం నమోదు విషయంలో కొండమీది గ్రామాలకు కింది గ్రామాలకు వ్యత్యాసం ఉందని కేవలం మండలంలోని కొండకింది గ్రామాలలో నమోదైన వర్షపాతాన్ని మాత్రమే పరిగణించి మండల వర్షపాతంగా నమోదు చేస్తున్నారని కాని ఈ ప్రక్రియ సరైనది కాదని ఆయన అన్నారు. కొండమీది గ్రామాలైన ఉప్పలపాడు, కునుకుంట్ల, కొండమనాయునిపల్లె, జూనుంతల గ్రామాల్లో వర్షాపాతాన్ని కూడా రికార్డు చేసిన అనంతరమే మండల వర్షపాతం నమోదును ప్రకటించాలని ఈ పద్దతిని అమలు చేస్తే బాగుంటుందని అప్పుడు కొండమీదిపల్లెల ప్రజలకు కొంత సహాయం చేసినట్లు ఉంటుందని ఆయన అధికారులను కోరారు. వివిధ శాఖల పద్దులకు సంబంధించి మండల సభలో చర్చలు జరిగాయి. సంబంధిత అధికారులకు చల్లా తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. వెంకటేశ్వర రెడ్డి, తహాశీల్దార్ పి. ప్రసాద్‌బాబు, పలువురు మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికి జలకళ

**- రూ.13.18లక్షలతో జలజీవన్ మిషన్ ఏర్పాటు**

**- నేలకోసిగిలో ప్రతి ఇంటికి కొళాయి ప్రారంభం**

**కోసిగి మేజర్ న్యూస్:** జలజీవన్ మిషన్ పథకంతో ప్రతి ఇంటికి ఇంటి కొళాయిలతో జలకళ ఏర్పడిందని వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు మురళీరెడ్డి అన్నారు. గురువారం నేలకోసిగి గ్రామంలో సర్పంచ్ పశువుల హనుంతమ్మ, వైకాపా నాయకులు లక్ష్మన్న ఆధ్వర్యంలో ఇంటింటి కొళాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మురళీరెడ్డి పాల్గొనడం జరిగింది. చిన్నపాటి గ్రామమైన నేలకోసిగి గ్రామం నుండి ప్రజలకు ఇంటింటికి కొళాయి అందించిన ఘనత బాలనాగరెడ్డికే దక్కుతుందన్నారు. జలజీవన్‌మిషన్ ఎమ్మెల్యే నిధులతో ఈ కొళాయిలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ప్రత్యేక చర్యలతో 13.18లక్షల రూపాయలతో ఇంటింటి కొళాయిలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. త్వరలో మరికొన్ని గ్రామాలను ఎంపిచేసుకొని ఈ జలజీవన్ మిషన్ కింద ఇంటింటి కొళాయిని ఏర్పాటు చేస్తామన్నారు.

**సాతనూరు, తుంబిగనూరులో ఏపినీడ్స్ జగన్ :** ఎమ్మెల్యే బాలనాగరెడ్డి ఆదేశాలమేరకు తుంబిగనూరు, సాతనూరు గ్రామాల్లో ఎపినీడ్స్ కార్యక్రమాన్ని మురళీరెడ్డి, తుంబిగనూరు ఈరన్న, సాతనూరు సర్పంచ్ మంగమ్మ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాడిగేని నరసింహులు, బెట్టన్నగౌడు, మాంతేష్‌స్వామి, హొళగుంద కోసిగయ్య, జగదీష్‌స్వామి, మారెమ్మగుడ్డి నరసింహులు, గట్టు భీమయ్య, దొడ్డి నర్సన్న, ఆకాష్‌రెడ్డి, విఆర్ఓ బసవరాజు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, నాయకులు

# వచ్చేది టిడిపి ప్రభుత్వమే.. మన్నె ధర్మారం సుబ్బారెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి రావడం ఖాయమని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం తద్యమని డోన్ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని 17వ వార్డు నందు గురువారం బాబుష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి ముఖ్య అతిధిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి కరపత్రాల రూపంలో ప్రజలకు అందించి వివరించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ బాబుష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ ద్వారా ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన మహిళకు నెలకు రూ.1,500లు, తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే వారందరికీ ఏడాడికి రూ.15వేలను తల్లుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయా ణం, సురక్షిత మంచినీటి సౌకర్యం వంటి మరెన్నె అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. కావున నారా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు గంధం శ్రీనివాసులు, మంగమూరి అశోక్, గంధం చరణ్, నాయకులు ప్రజా వైద్యశాల బెస్త మల్లికార్జున, చక్రపాణిగౌడ్, వీరాంజి, హుస్సేన్‌పీరా, పెద్ద కాంత్, చిన్నకాంత్, షాషా, వలీ, ఖాదర్‌వలీ, శ్రీధర్, మదనగోపాల్, రహంతుల్లా, కిరణ్‌లు పాల్గొన్నారు.

సూర్య



# విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం ప్రోత్సాహం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహం అందిస్తుందని ఎంఈవో వనజకుమారి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని గురువారం గోవర్ధన్‌నగర్‌లోని భవిత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో వనజకుమారి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. అనంతరం సమగ్ర శిక్ష పంపిణీ చేసిన ట్యాబ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజ్యలక్ష్మి, భవిత సెంటర్ టీచర్ పిఎస్.ఖాన్, దస్తగిరమ్మ పాల్గొన్నారు.



ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే



ఆటోలు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్‌సుధాకర్ అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్నతి-ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.2.70లక్షలతో ఆటోలను కొనుగోలు చేసింది. గురువారం ఈ ఆటోలను స్టాంటన్‌పురం వైసీపీ కార్యాలయం వద ఎమ్మెల్యే మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పురుషులతో సమానంగా మహిళలకు జీవన ప్రమాణాలు కల్పిస్తున్నారన్నారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదల సంక్షేమం, అభ్యున్నతే వైఎస్ జగన్ ధ్యేయం

## - ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** పేదల సంక్షేమం, అభ్యున్నతే సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కేతవరం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటిస్తూ ప్రతి గడపకు వెళ్లి వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమం, ప్రజలు పొందిన లబ్ధిని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరెడ్డి చెన్నారెడ్డి, జడ్పీటీసీ ర ంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో శివనాగప్రసాద్, ఎస్ఐ రాజారెడ్డి, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని

# మీడియా ముందు చౌకబారు మాటలు మానుకోండి

## జనసేన ఇంఛార్జీ వెంకప్ప



**ఆలూరు, మేజర్‌న్యూస్:** మీడియా పబ్లిసిటి కోసం వైసిపి నాయకులు మంత్రి జయరాం చౌకబారు మాటలు మానుకోవాలని ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప అన్నారు.గురువారం వారు ఒక సందేశాన్ని పంపుతూ ఆలూరు నియోజకవర్గానికి మంత్రిగా ఒక్క గ్యారెంటీని ఇచ్చారా అని ప్రశ్నించారు.మీ చుట్టు పక్కల ఉన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు పంచాయతి సెటిల్‌మెంట్‌లు చేస్తూ అత్యాచారాలకు పాల్పడుతున్నారని ప్రతి గ్రామంలో గడపగడపకు ప్రభుత్వంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేశారా అని ప్రశ్నించారు.మీ ముఖ్యమంత్రి మంత్రులను డమ్మీలు చేసి జగన్నాటకం అడుతున్నారని అన్నారు.ఇప్పటికైనా ఇతర పార్టీ నాయకులపై బురదచల్లుడు మానుకోవాలని ఎంఎల్‌ఏగా ఆలూరు ప్రజలకు ఏమి చేశారో తెలుసుకోవాలని అన్నారు.

# కరాటేలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** కర్నూల్లో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే ఛాంపియన్స్ గేమ్ లో బేతంచెర్ల ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ టి. మరియదాసు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ తరగతి చదువుతున్న ఏం. మధు భార్గవి, యు.పరిమళ శక్తిసామర్థ్యాలను కనబరుస్తూ సిల్వర్ మెడల్, బ్రాంచ్ మెడల్ ను కైవసం చేసుకున్నారని తెలిపారు.విద్యార్థులను ఉదయం ప్రార్థన సమయంలో ప్రిన్సిపల్ టి.మరియదాసు అభినందిస్తూ సర్టిఫికెట్స్ ను మెడల్స్ ను అందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మానసిక వికాసానికి క్రీడలు,కరాటే,యోగా మొదలైనవి దోహదపడతాయని విద్యార్థులు ఆయా క్రీడలలో చురుగ్గా పాల్గొని ప్రతిభను పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఉన్నతి...మహిళా శక్తి పథకం కింద ఆటోల పంపిణీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఉన్నతి-మహిళా శక్తి పథకం కింద మహిళా లబ్ధిదారులకు ఆటోలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్నతి మహిళా శక్తి పథకం కింద ఆటోలను పంపిణీ చేసి ఆటోల ర్యాలీని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతి మహిళా శక్తి పథకం కింద తొలివిడతలో ఎస్సీ, ఎస్టీ నిరుపేద మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరం వడ్డీలేని రుణాల ద్వారా 9మంది మహిళలకు ఆటోలు మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు వెలుగోడు, అవుకు మండలాల మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు ఉన్నతి కార్యక్రమం కింద ఆటోలు పంపిణీ చేశామని లబ్ధిదారులకు సబ్సిడీ వాటా పోను మిగిలిన మొత్తానికి ప్రతినెల తేలిక వాయిదా పద్ధతుల ప్రకారం 48నెలల పాటు చెల్లించాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో మరికొంతమంది ఔత్సాహిక మహిళా లబ్ధిదారులకు ఆటో యూనిట్ల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆటోలకు లబ్ధిదారులు బీమా చేయించాలన్నారు. అనంతరం కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు పంపిణీ చేసిన ఆటోలో ప్రయాణించారు.



ఆటోలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, జాయింట్ కలెక్టర్

## అయ్యలూరులో నా సంతకం...

# నామాతృభాష



గెలుపొందిన విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేసిన ఆల్‌మదద్ ఫౌండేషన్ సభ్యులు

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలంలోని అయ్యలూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో హెచ్‌ఎం అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన ఆల్‌మదద్ ఫౌండేషన్ చైర్మన్ రహీమ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు సుబ్రమణ్య భారతి జయంతి సందర్భంగా భారతదేశ భాషల ఉత్సవాలలో భాగంగా నా సంతకం నా మాతృభభూష అనే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగం ఆమోదించిన 22భాషలకు సంబంధించిన పదాలపలకరింపు అనే అంశంపై అవగాహన కల్పించారు. భారతదేశ పలు రాష్ట్రాల్లో గల వస్త్ర అలంకరణపై విద్యార్థులు చేసిన కార్యక్రమాలు, సంస్కృతి సంప్రదాయాలను, నృత్యాలను విద్యార్థులు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈసందర్భంగా రహీమ్ మాట్లాడుతూ భారతి చేసిన సేవలను కొనియాడారు. హెచ్‌ఎం అజీజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా ఒక మంచి కార్యక్రమం భారతదేశ భభూషల ఉత్సవాలు మన ఉర్దూ పాఠశాలాలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఆల్‌మదద్ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. అనంతరం వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు పరిరక్షణ ఐక్య వేదిక బాధ్యుడు భీష్మ చేతుల మదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో నజీర్, కలిముల్లా, షబానాపర్వీన్, అఖిలభాను, నాసిర, హాజీర, లత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తాం : శిల్పా కార్తీక్‌రెడ్డి

## - సీనియర్ పాత్రికేయులు నాగరత్నంను పరామర్శిస్తున్న కార్తీక్ రెడ్డి



సీనియర్ పాత్రికేయుల నాగరత్నంను పరామర్శిస్తున్న శిల్పా కార్తీక్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** సేవే పరామావధిగా భావించి శ్రీశైలం నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచి వారి బాగోగులు చూస్తు సమస్యలతో సతమతమవుతున్న నియోజకవర్గ ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తు సేవే లక్ష్యంగా పనిచేస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు శిల్పా తనాయుడు, యువనాయకుడు శిల్పా కార్తీక్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పాతనవాజ్ కట్ట కాలనీకి చెందిన సీనియర్ పాత్రికేయులు నాగరత్నం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విషయం తెలుసుకొని యువ నాయకులు కార్తీక్ రెడ్డి ఆయన గృహానికి వె ళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల తమ కుటుంబాన్ని ఎంతగా ఆదరించి అండగా నిలిచారని, మా తండ్రి శిల్పాపై ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించారని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ ప్రజల సంక్షేమాభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్య వచ్చినా , ఎవ్వర ఆపదలో ఉన్నా అక్కడ ప్రత్యక్షమై అండగా నిలిచి ఆదుకోవడం మా కుటుంబ నైజమని నియోజకవర్గ ప్రజలను నిరంతరం సేవలందిస్తామని అన్నారు. తన తండ్రి బాటలోనే తాను నడుస్తు తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజలకు సేవలందిస్తానని అన్నారు. ఈయన వెంట కౌన్సిలర్ విజయ్ చౌదరి, రంగస్వామి, స్టేట్ కార్పోరేషన్ డైరెక్టర్ అంజాద్ అలి, వైసిపి నాయకులు పువ్వాడి భాస్కర్ కాలనీ నాయకులు మొల్ల మహ్మద్‌రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు

# పకడ్బందీగా ఏర్పాట్లు : ఈఓ, చైర్మెన్

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** శ్రీ మద్దిలేటి నరసింహస్వామివారి వైకుంఠ ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను పగడ్బందీగా నిర్వహించడానికి ఆలయ ఈవో డి. పాండురంగారెడ్డి ,ఆలయ చైర్మన్ బి. సీతా రామ చంద్రుడు ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ, పోలీస్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఎస్ఐ శివ శంకర్ నాయక్,ఆర్ ఎస్ రంగాపురం పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 21 నుండి 23వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని అన్నారు .ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారని కావున ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని వారు కోరారు. భక్తులకు వసతి సదుపాయాలు, అత్యవసర వైద్య సేవలు, త్రాగునీరు, భోజనం వసతి, రవాణా సౌకర్యం, శానిటేషన్, ఫైర్ సేఫ్టీ అన్నదాన, సౌకర్యం మొదల వసతులు భక్తులకు కల్పిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం తహసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఎస్ఐ. శివ శంకర్ నాయక్ లు దేవస్థాన పరిసర ప్రాంతాలను పరిశీలించి ఆలయ అధికారులకు తగు సూచనలను సలహాలను ఇచ్చారు. ఆయా శాఖల సిబ్బందిచే సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు టి. లక్ష్మీనారాయణ, ఆకుల వెంకటరమణ, ఎం. మద్దయ్య, జి. వెంగళరెడ్డి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గుండం మల్లికార్జున క్షేత్రంలో వృషభాల బలప్రదర్శన

**బనగానపల్లెరూరల్,న్యూస్:** బనగానపల్లె మండలంలోని పసుపల గ్రామ సమీపంలో గల శ్రీశ్రీశ్రీ గుండం మల్లికార్జునస్వామి సత్రంలో ఈ నెల 11వ తేదీన కార్తీక కడసోమవారం సందర్భంగా ఆరుపండ్లలోపు వృషభాల బలప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త టి. రాజేశ్వరప్ప తెలిపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి 60వేలు, రెండవ బహుమతి 50వేలు, మూడవ బహుమతి 40వేలు, నాల్గవ బహుమతి 30వేలు, ఐదవ బహుమతి 20వేలు, ఆరవ బహుమతి 15వేలు, ఏడవ బహుమతి 10వేలు, ఎనిమిదవ బహుమతి 9వేలు, తొమ్మిదవ బహుమతి 8వేలు, పదవ బహుమతి 7వేలు, పదకొండవ బహుమతి 6వేలు, పన్నెండవ బహుమతి 5వేల రూపాయలుగా నిర్ణయించడం జరిగింది. ఇవే కాక ఉత్తమ జత మరియు ఉత్తమ టీముకు ప్రోత్సాహక బహుమతి 20వేలు, ఉత్తమ డ్రైవర్‌కు 10వేలు, ఉత్తమ గొలుసు రార్డ్ ప్రోత్సాహక బహుమతి 5వేలు అందివ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోండి



**పాములపాడు మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుకు అర్హులని, ప్రతీ ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఎమ్మార్వో రత్న రాధిక ఎంపీడీవో గోపికృష్ణ లు అన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి బస్టాండ్ సర్కిల్ వద్దకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ,ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన కొత్త ఓటర్లు నమోదు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో పటాన్ బాబు వీఆర్వో ముర్తుజావలి విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల పంపిణీ జగనన్నతోనే సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** పేద ప్రజలకు సంక్షేమ పథకాలు జగనన్నతోనే సాధ్యమని ఎంపిపి నారాయణ దాసు, మండల కన్వీనర్ కారం నాగరాజులు పేర్కొన్నారు. గురువారం జూటూరు, మండిగిరి గ్రామాల పరిధిలో ఉన్న సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం సచివాలయ కన్వీనర్, మాజీ సర్పంచు జయశ్చంద్రరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం జగన్ పేద ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్రంలో 53 కులాలకు కార్పొరేషన్ చైర్మన్లను చేయడం జరిగిందని, ప్రతి గ్రామానికి సచివాలయం, ఆర్బీకే, హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేశారన్నారు. అనంతరం పథకాల డిస్ప్లే బోర్డును వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండిగిరి సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, సోమశేఖర్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, నరసింహులు, ఈఓఆర్‌డి చక్రప్ప, ఆంజి, వాలంటీర్లు, వైఎస్సార్ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## మంచి నీటి బోరు విద్యుత్ వైరును దొంగలించిన దుండగులు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని పీకలగొట్టు గ్రామానికి సమీపంలో వేసిన మంచినీటి బోరుకు ఉన్న విద్యుత్ వైరును బుధవారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కలిసి మంచినీటి బోరుకు ఉన్న 135మీటర్లకు పైగా ఉన్న విద్యుత్ కనెక్షన్ల వైరును కొందరు గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో కత్తిరించి ఎత్తుకొని పోయారని గ్రామసర్పంచురాలు మూలింటి లక్ష్మి. గ్రామ వైకాపా యువనాయకుడు మూకిరెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. అలాగే కరెంటు విద్యుత్ వైరు సుమారుగా10వేలకుపైగా ఉంటుందని వారు చెప్పారు అలాగునే మంచినీటి బోరుకు ఉన్న విద్యుత్ వైరును దొంగలుఎత్తుకెళ్ళి నందున గ్రామ ప్రజలకు రెండు రోజుల నుండి తాగునీరు పూర్తిగా నిలచిపోవడంతో చేతి పంపు బోర్లు పై ఆధారపడి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందనివారుఅన్నారు. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి మంచినీటి బోరుకు విద్యుత్ కనేక్సన్ ఇచ్చి తవరలోనే గ్రామ ప్రజలకు తాగునీరు అందించేందుకు తగు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## మహానందిలో అయ్యప్ప పడి పూజ



మహానంది క్షేత్రంలో పడిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్:** మహానంది క్షేత్రంలో అయ్యప్ప దీక్షాదారులు పడిపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం సాయంకాలం గురుస్వామి కృష్ణమూర్తి బాబు ఆధ్వర్యం లో అరటి బోదెలతో మందిరాన్ని అత్యంత సుందరంగా అలంకరించి పుష్పాలంకరణ చేశారు. అనంతరం అయ్యప్ప స్వామికి అర్చకులు మణికంఠ శర్మ, సాయిల వేద మంత్రాలతో విశేష ద్రవ్య పంచామృత అభిషేకాలు నిర్వహించారు. పదునెట్టాంబడి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా తరలించారు.

## యుద్ధ ప్రాతిపదికన ఎస్ఎస్ ట్యాంక్ గట్టుకు మరమ్మత్తులు

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద గ్రామ సమిపంలో కడ్లేమాగి రస్తాలో నిర్మించిన ఎస్ఎస్ (సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్) గట్టు కుంగిన విషయం విధితమే. ఈ విషయం పలు పత్రికల్లో వార్త ప్రచురిత కావడంతో గురవారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు యుద్ద ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేశారు. మండలంలో 11 గ్రామాలకు తాగునీటిని అందించడానికి ట్యాంక్‌ను నిర్మించారు. ట్యాంక్ గట్టు ఒక పక్క కొంత మేర కుంగిపోవడంతో ఆర్‌డబ్ల్యూఎస్ డిఈఈ మల్లికార్జునయ్య,ఏఈ రాంనీలా పర్యవేక్షించిచారు. వెంటనే సదురు కంటాక్టర్ ద్వారా గట్టు మరమ్మత్తుకు చర్యలు చేపట్టారు. ఒక ఇటాచితో పాటు ఐదు ట్రాక్టర్‌లను ఏర్పాట్లు చేసి గ్రావెల్‌ను తెచ్చి గట్టుకు వేసి మరమ్మత్తులు చేపట్టారు. గట్టుకు ఎలాంటి ప్రమాదం లేదని ప్రస్తుతం గ్రామాలకు నీటి సరఫరకు ఇబ్బందిలేదని ఏఈ చెప్పారు. కంట్రాక్టర్ వెంకటరెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.



కుంగిన ట్యాంక్ గట్టుకు మరమ్మత్తులు చేయిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

## ఎంపిపి(మైయిన్) పాఠశాలను తనిఖీ చేసిన ఎం.ఇ.ఓ.లు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలోని మండల ప్రజాపరిషత్‌ప్రాథమిక పాఠశాల (మైయిన్) ను గురువారం మండల విద్యాశాఖాధికారులైన సువర్ణ సునీయం, రామ్మూర్తిలు ఆకస్మికంగా తనిఖీలు నిర్వ హించారు. మధ్యాహ్నం భోజనం పథకాన్ని వారు పరిశీలించారు. మొదటిగా పాఠశాల ప్రార్థన ఉపాధ్యాయులు భోధన సామర్థ్యం. మద్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు తమ పాఠశాలకు సక్రమంగా విధులకు హాజరు కావడం. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను రిజిష్టర్లను పరిశీలించారు. విద్యార్థుల కు భోధన పరికరాలతో భోధన చేయించాలి న్నారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా విద్యార్థుల తీర్చిదిద్దేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఎం ఐ. ఎస్ కొఆర్డినేటర్ల ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ హక్కులకై పోరాడుతాం

– బళ్లారి మేయర్ డిప్యూటీ మేయర్ శశికళ



సింహాగర్జన కరపత్రాలను పంపిణీ చేస్తున్న బళ్ళారి మాజీ డిప్యూటీ మేయర్

**ఆస్పరి, మేజర్‌న్యూస్:** గత 70ఏళ్లుగా రిజర్వేషన్లకు నోచుకోని మాదాసి, మాదారి కురువల రాజ్యాంగ హక్కులకై పోరాడుతామని బళ్ళారి మేయర్ డిప్యూటీ మేయర్ శశికళ, కురువ సంఘం జిల్లా నాయకులు కృష్ణమోహన్, పెద్దయ్యలు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బైలుపత్తికొండ, కల్లపరి, కారుమంచి, ములుగుందం, తదితర గ్రామాల్లో కురువ మహాసింహా గర్జన వేడుకలకు జయప్రదం చేయాలని వారు కోరారు. ఆలూరు నియోజకవర్గంలో లక్ష ఓట్లు కలిగిన మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికేట్ మంజూరు చేయాలని, రాజకీయ ప్రాధాన్యత కల్పించి ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించాలని, టీడీపీ, వైసీపీలకు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు నాగభూషణం, తిమ్మప్ప, బజారప్ప, ఉదయ్, జోగి గంగన్న, గోవిందు, చిన్న శేకన్న, ముద్దప్ప, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే వైయస్ఆర్ ప్రభుత్వ లక్ష్యం

– ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రారెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రా రెడ్డి తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం 188వ రోజు 12వ వార్డు శ్రీదేవి నగర్‌లో వార్డు ఇంచార్జి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, ఎంయల్‌సి ఇస్సాక్ బాషలు విస్తృతంగా పర్యటించారు. వార్డులో ప్రతి గడపకు వచ్చిన సంక్షేమ పథకాలు వివరించి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పంపించిన కరపత్రాలను లబ్దిదారులకు అందించారు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రా రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పథకాలు కొనసాగాలంటే మరోసారి వచ్చే ఎన్నికల్లో ప్రజలందరూ జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు వందశాతం అమలు చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు, విమర్శలకు దిగారని వారి విమర్శలను తిప్పి కొట్టాలన్నారు. నంద్యాల నియోజకవర్గంలో కరోనా సమయంలో ఒక్క టీడీపి నాయకుడు కూడా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వారి ఇళ్లకే పరిమితమయ్యారని ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజల మంచికోసం, వారి ఆరోగ్యం కోసం ప్రతిరోజు ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటూ నంద్యాల నియోజకవర్గాన్ని కాపాడుకున్నామన్నారు. ప్రజలకు మంచిచేసే వారిని ఎన్నుకోవాలని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, నంద్యాల మూడవ పట్టణ అధ్యక్షులు జాకీర్ హుసేన్, కౌన్సిలర్లు కలాం బాష, షాదిక్ బాష, మజీద్, కో ఆప్షన్ సభ్యులు సలాముల్లా, పడకండ్ల సుబ్రమణ్యం, వైసీపి నాయకులు కుమ్మరి రాముడు, డాక్టర్ ఎన్‌ఎండి.రఫి, వార్డు వైసీపి నాయకులు కైప రామకృష్ణారెడ్డి, తిరుపాల్ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, గంగుల జనార్ధన్ రెడ్డి, అహమ్మద్ హుసేన్, రవి ఆచారి, అమృతరాజు, సోమశేఖర్ రెడ్డి, లక్ష్మినారాయణ, కిరణ్ కుమార్, గన్నీ కరీం, సందీప్, షారుక్, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రా రెడ్డి

## త్రిసాయుధ దళాల సేవలు ప్రశంసనీయం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకుని గురువారం జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి తమవంతు విరాళం అందజేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ త్రిసాయుధ దళాల సేవలు కీలకమని దేశ సేవలో వీర జవానుల సేవలు మరువలేనివన్నారు. మాజీ సైనికుల సంక్షేమార్థం ఏర్పాటు ఏసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డీఆర్వో పుల్లయ్య కూడా తమవంతు సహాయాన్ని అందజేశారు. అనంతరం జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది మహేంద్రమ్మ, కేమరిన్, శ్రీనివాసరెడ్డి, తదితరులు ప్రజల నుంచి విరాళాలు సేకరించారు.



## ఓటర్ జాబితా దరఖాస్తులపై నిర్లక్ష్యం వహించకూడదు

**జిల్లా కలెక్టర్ మనజీర్‌జిలానీ సమూన్**



దరఖాస్తులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** ఎంతో పగడ్బందీగా నిర్వహించే ఓటర్ జాబితా దరఖాస్తులపై ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించకూడదని జిల్లా కలెక్టర్ మనజీర్‌జిలానీసామూన్ అన్నారు. ఓటరు జాబితా సవరణ02024 కార్యక్రమంలో భాగంగా గురువారం డోన్ తహశిల్దార్ కార్యాలయంలో ఓటరు దరఖాస్తులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్‌డిఓ వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## భూ రీసర్వేతో రైతులకు చిక్కులు

**భూ హక్కు పత్రాలలో తప్పుల తడక..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న శాశ్వీత భూ హక్కు.. భూరక్ష పత్రాలు.. భూ రీ సర్వేతో రైతులకు చిక్కులు తెచ్చి పెట్టడమే కాకుండా తప్పులు తడకగా మారిందని పెద్దకడుబూరు గ్రామానికి చెందిన కటికె మాబు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్న రీ సర్వేలో భూ విస్తీర్ణంలో చాలా వ్యత్యాసం ఉన్నట్లు అయన తెలిపారు. నాకు సంబంధించిన ఖాతా నెంబరు 2490లో భూమి పాస్ పుస్తకంలో వివిధ సర్వే నంబర్ల కింద 408లో 0-65.సెంట్లు,488డిలో.1-49.సెంట్లు, 489డిలో0-54.సెంట్లు, 490బిలో.0-72.సెంట్లు, 499-1లో 0-58.సెంట్లు,660-1లో0-31.సెంట్లు మొత్తం 4-29ఎకరముల భూమి ఉందేదని ఆయన అన్నారు. అయితే ఇటీవల జరిగిన భూరీసర్వేతో నాకు రావాల్సిన భూమి కేవలం పై తెలిపిన సర్వే నంబర్లలో కేవలం 3-60 ఎకరముల భూమి మాత్రమే పెద్దకడు బూరు మండల రెవెన్యూ శాఖ అధికారులు జగనన్న శాశ్వత భూహక్కు పాస్ పుస్తకం ఇవ్వ డం జరిగిందని ఇంకా మిగిలిన భూమి 1-50ఎకరముల యాబై సెంట్లకు పైగా నాయొక్క పాస్ పుస్తకంలో నమోదు కావాల్సి ఉందని తెలిపారు. మిగిలిన భూమి విషయంపై స్థానిక మండల తాహశీల్దారు కార్యాలయాం చుట్టూ తాను నెలలు తిరిగినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. అదేవిధంగా భూ రీసర్వేలో తప్పులు తడకగా ఉందని ఆయన అన్నారు. అలాగే మండలంలో భూ రీసర్వే తప్పులు వల్ల అనేక మంది రైతులు ఏమి చేయాలో దిక్కుతోచక తలలు పట్టుకుంటున్నారన్నారు. మండ లంలో భూ రీసర్వే తప్పులు వల్ల కొల తలు కూడా సక్రమంగా లేకపోవడంతో ఎకరాలకు ఎకరాలు భూములు మాయం కావడంతో పలువురు రైతులు రెవెన్యూ అధికారులతో వాగ్వి వాదానికి దిగుతున్నారు.మరికొందరు రైతులు విఆర్వోల వెంటపడి తమ పనులు చక్క బెట్టుకొంటూ వెళ్లి పోతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు రావాల్సిన భూమిని తనకు తిరిగి దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన మండల తహశీల్దారు, విఆర్వోలను కోరారు.

## మల్లన్నను దర్శించుకున్న రోడ్డు రవాణా కార్పొరేషన్ చైర్మన్ మల్లికార్జున రెడ్డి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను ఏపీ రోడ్డురవాణా కార్పొరేషన్ చైర్మన్ ఎ.మల్లికార్జున్ రెడ్డి గురువారం సాయంత్రం దర్శించుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద ఆయనకు అధికారులు,అర్చక స్వాములు, ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా చైర్మన్ దంపతులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** ఈ నెల 11వ తేదీన కార్తీక కడసోమవారం సందర్భంగా శ్రీ గుండం మల్లికార్జునస్వామి క్షేత్రం నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త రాజేశ్వరప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి సాయిరత్న మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ మరియు నాగసాయి హాస్పిటల్, సుధా నర్సింగ్ హోమ్, వనపర్తి వారు ఎమ్మిగనూరు నుండి కార్తీక జనరల్ హాస్పిటల్ మరియు హోమియో మరియు ఆయుర్వేదం కర్నూలు నుండి అమిలీయో హాస్పిటల్ నుండి డాక్టర్లు వైద్య శిబిరానికి హాజరవుతారని ఈ వైద్య శిబిరంలో ఎటువంటి ఆరోగ్య సమస్యలున్నా ఉచితంగా పరీక్షించడంతోపాటు మందులను కూడా అందివ్వడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

# 12ఏళ్ల బాలికపై అత్యాచారయత్నం

**– కేసు నమోదు చేసిన పోలీసులు**

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** సమాజం ఎక్కడకు వెళ్తుందో అర్థం కావడం లేదు. కామంతో కళ్లు మూసుకపోయిన కామాంధులు చిన్నారులు, వృద్దులు అనే తేడా లేకుండా కామవాంఛ తీర్చుకునే తెగబడుతున్నారు. ఇలాంటి సంఘటనే కర్నూలు జిల్లా పెద్దపాడు గ్రామంలో చోటు చేసుకుంది. అభం శుభం తెలియని ఓ చిన్నారిపై ఓ వృద్ధులు అత్యాచార యత్నంకు పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కె.నాగలాపురం పోలీసుస్టేషన్ పరిధిలోని పెద్దపాడు గ్రామంలో అల్లాబకాష్ అనే 65ఏళ్ల వృద్ధుడు నివసిస్తున్నాడు. అదే వీధిలో ఓ కుటుంబంలో 12ఏళ్ల బాలిక ఉంటుంది. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి తనకు బీడీలు తీసుకరావాలని బాలికను కోరాగా ఆ చిన్నారి ఒప్పుకుంది. ఇంట్లోకి రా డబ్బులు ఇస్తానంటూ నమ్మబలికాడు. చిన్నారి ఇంట్లోకి వెళ్లగానే ఆ చిన్నారిపై అత్యాచారయత్నంకు పాల్పడ్డాడు. దీంతో భయంతో చిన్నారి కేకలు వేశారు. కేకలు విన్న స్థానికులు, బంధువులు అల్లాబకాష్ ఇంట్లోకి వెళ్లారు. అప్పటికే అల్లబకాష్ అక్కడి నుంచి పరారయ్యాడు. విగత జీవిగా పడి ఉన్న చిన్నారిని వైద్యం నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కర్నూలు డీఎస్పీ విజయశేఖర్, కర్నూలు రూరల్ సీఐ కిరణ్‌కుమారెడ్డి, కె.నాగలాపురం ఎస్ఐ సోమ్లానాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.



గ్రామంలో విచారణ చేస్తున్న డీఎస్పీ

## జిల్లా ఆర్యవైశ్య ఎన్నికల్లో కుదిరిన సయోధ్య..

- **చెరో ఏడాది పదవుల మార్పు**
- **ఏకగ్రీవంగా ఆర్యవైశ్య ఎన్నికలు**



ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షునిగా భవనాశి నాగమహేష్



గౌరవాధ్యక్షులుగా శ్యాంసుందర్‌గుప్త



ప్రధాన కార్యదర్శి కాల్వ విజయశేఖర్



వర్కింగ్ ప్రెసిడెంట్ పువ్వాడి భాస్కర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో ఆర్యవైశ్య ఎన్నికలు అంటే రాజకీయాలకు మేమేమి తీసిపోమన్నట్లుగా ఎన్నికల్లో నిలబడదానికి ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికలకు ఆర్యవైశ్యులు పోటీపడతారు. గత వారం రోజుల నుంచి ఎన్నికలకు సమాయత్తం కాగా ఈవిషయం కర్నూలు పెద్దలకు చేరడంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి పెద్దలు నంద్యాల జిల్లా ఆర్యవైశ్యులకు సయోధ్య కుదిర్చారు. దీంతో ఈ ఏడాది ఎన్నికలు లేకుండానే ఆర్యవైశ్యులు అధ్యక్షుడు, గౌరవాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో పాటు ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సయోధ్య కుదరడంతో చెరో ఏడాది పదవుల మార్పుకు అందరూ ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు.గురువారం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షునిగా భవనాశి నాగమహేశ్, గౌరవాధ్యక్షులుగా బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తను నియమించగా వచ్చే సంవత్సరం ఇరువురు పదవులు మార్చుకుని ఆ పదవుల్లో కొనసాగుతారు. ఎన్నుకున్న మిగతా సభ్యులు మాత్రం అలాగే కొనసాగుతారు. ప్రధాన కార్యదర్శిగా నూనెపల్లెకు చెందిన కాల్వ విజయశేఖర్, వర్కింగ్ అధ్యక్షుడిగా ఆత్మకూరుకు చెందిన పువ్వాడి భాస్కర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వీరబొమ్మ నాగ సత్య నారాయణ తెలిపారు. బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్తాను ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా పదవీలో కొనసాగుతారు. ఎన్నికలు పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో నిర్వహించగా ఎన్నికలకు ఆంధ్రప్రదేశహ ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, నంద్యాల జిల్లా ప్రాంత మాజీ అధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య, భవనాశి శ్రీనివాసగుప్త, దమ్మాల వెంకటసుబ్బయ్యలు ఎన్నికల నిర్వహణలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ తరగతులు

- **కాసులకు కక్కుర్తి పడుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థ**
- **ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యం**
- **చోద్యం చూస్తున్న మండల విద్యాశాఖ అధికారులు**



యశోద గార్డెన్ స్కూలు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని యశోద గార్డెన్ పేరుతో ఉన్న ప్రైవేట్ పాఠశాలను శ్రీ చైతన్య యజమాన్యం నిర్వహిస్తోంది. కార్పొరేట్ విద్యాసంస్థ అయిన శ్రీ చైతన్య యజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4.30గంటల వరకు తరగతులు నిర్వహించాలి, కానీ ఇవేమి పట్టించుకోని ఆ ప్రైవేట్ పాఠశాల యజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ సాయంత్రం 6గంటల వరకు 5వ తరగతి నుండి 10వ తరగతి అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు విశ్రాంతి విరామం ఇవ్వకుండా విద్యార్థులపై ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. కార్పొరేట్ పేరుతో విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తుండడంతో విద్యార్థు లు విలవిలలాడుతు న్నా రని ప్రజలు, విద్యార్థుల తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబం ధనలు ఉల్లంఘించి గత కొన్ని రోజులుగా సమయానికి మించి తరగతులు నిర్వహిస్తున్నా ఏమా త్రం పట్టించుకోకుండా మండల విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తు న్నారేతప్ప, ఆ పాఠశాలపై ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసు కోవాలని విద్యార్థి సంఘాల నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



అదనపు తరగతులు నిర్వహిస్తున్న యజమాన్యం

**ఎంఈఓ రమేష్ వివరణ :** ఈ విషయంపై ఎంఈఓ రమేష్‌ను వివరణ కోరగా, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనల ప్రకారంఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటలకు తరగతులు నిర్వహించాలని శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాల యజమాన్యంకు చాలా సార్లు చెప్పినా పట్టించుకోకుండా, అలాగే కొనసాగిస్తున్నారని నిబంధనలను పాటించడం లేదన్నారు. నిబంధనల ను అతిక్రమిస్తే పై అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారని మా దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై అధికారులకు తెలియజేస్తామన్నారు.



మాట్లాడుతున్న ఎంఈఓ